మనం
నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
సోమవారం । 21 । ఆగష్టు । 2023 । పేజీలు : 7

## పట్టు వస్త్రాలు బహూకరించిన వైస్ ఎంపీపీ



**అడవిదేవులపల్లి, ఆగస్టు 20, (మనం న్యూస్ )**: మండల కేంద్రం లోని డి.లక్ష్మీ కాంతం మనవడు కాశీ ఎంగేజి మెంట్ కార్యక్రమానికి ఆదివారం మం డల వైస్ ఎంపీపీ కూరాకుల మల్లేశ్వరి, మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కూరాకుల గోపినాథ్ దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో వారిని ఆశీర్వదించి వారి చేతుల మీదుగా పట్టువస్త్రాలు బహుకరించినారు.

# అభివృద్ధి మాతోనే.. సాధ్యం





- అధికారంలోకి మళ్లీ మేమే వస్తాం
- రాష్ట్రంలో 3 కోట్ల టన్నుల వరి ధాన్యం పండించి నెంబర్ వన్‌గా నిలిచాం
- 50 సంవత్సరాల సమాఖ్య పాలనలో గోస పడ్డాం
- ప్రతి పక్ష కాంగ్రెస్, బీజేపీ పార్టీలపై నిప్పులు
- మాట ఇచ్చిన ప్రకారం పేటను జిల్ల చేసి చూపిచాం
- జగదీష్‌రెడ్డిని .. గెలిపించమని కోరాం.. మంత్రిగా అవకాశం ఇచ్చాం
- ధరణితో భూ సమస్యలకు చరమగీతం పాడాం
- సూర్యాపేటపై వరాలజల్లు.. బహిరంగ సభలో ముఖ్యమంత్రి కేసీఆర్

**సూర్యాపేట,ఆగస్టు20(మనం ప్రతినిధి)**: తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి బీఆర్‌ఎస్ పార్టీతో సాధ్యమని.....రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో అధికారంలోకి మళ్లీ బీఆర్‌ఎస్ పార్టీ వస్తుందని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రగతి నివేధిక సభలో పాల్గొని మాట్లాడుతూ... 50ఏళ్ల పాలనలో తెలంగాణ ప్రజలు గోస పడ్డారని ఇప్పుడు అభివృద్ధి చేస్తామంటు ప్రతిపక్ష కాంగ్రెస్, బీజేపీలు మొసలికన్నీరు కారుస్తున్నాయని నిప్పులు చేరిగారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు 3గంటల కరెంటు ఇస్తే చాలు అనటం వారి దొంగ నితిని బయట పెడుతుందని నాడు రైతులు బీడు భూములతో వ్యవసాయం చేయలంటే నీళ్లు లేక అవస్థలు పడ్డారని కాని నేడు కళేశ్వర జలాలు పుణ్యమని తుంగతుర్తి, సూర్యాపేటతో పాటు ఇతర నియోజకవర్గాల్లో సాగు విస్తీర్ణం పెరిగిందని దీంతో వరి అత్యధికంగా పండించి రాష్ట్రంలోనే సూర్యాపేట జిల్లా నెంబర్-1గా నిలిచిందన్నారు. రైతు ఖాతాలో అమ్మిన ధాన్యం పైసలు వెంటనే వేస్తున్నామని నాడు టోకెన్లు పట్టుకొని అన్నదాతలు మూడు, నాలుగు నెలల డబ్బులు రాక అవస్థలు పడ్డారన్నారు. నేడు ఆలాంటి పరిస్థితి లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో ఎంతో ప్రతిష్ఠాత్మాకంగా తీసుకొచ్చిన ధరణితో భూమస్యలకు చరమగీతం పాడమని... గతంలో ఇష్టం వచ్చినట్లుగా అధికారులను అడ్డం పెట్టుకొని పార్టీలు అన్నదాతల భూములను లాక్కున్న పరిస్థితులు ఉన్నాయని విమర్శించారు... సూర్యాపేట జిల్లాలో నాలుగు నియోజకవర్గల్లో బీఆర్‌ఎస్ పార్టీని గెలిపించి చూపించాలని ప్రజలను ఉద్దేశించి అన్నారు. ఈ జిల్లాలో దశబ్దా కాలంలో ఎంతో అభివృద్ధి చేశామని ముఖ్యంగా మూసి మురికి నీరు త్రాగుతున్న ఇక్కడి ప్రజలకు విముక్తి కలిగించి మిషన్ భగీరధతో స్వచ్ఛమైన త్రాగు నీరును అందిస్తున్నామని తెలిపారు. అంతే కాకుండా ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ కచ్చుకోట అని చెప్పుకునే జిల్లాలో 12స్థానాలకు మొత్తం గెలిచి ప్రజల దీవేనలు అందుకున్నామని రాబోయే ఎన్నికల్లో కూడా మీమే గెలుస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 35వేల కోట్లతో రైతు రుణమాఫీ చేశామని దేశంలో ఎక్కడ లేని విధముగా మూడు కోట్ల వరి ధాన్యం పండించి దేశంలోనే తెలంగాణ అన్నదాతగా నిలిచిందని గుర్తు చేశారు. దామరుచర్లలో ప్రతిష్ఠాత్మాకంగా 30వేల కోట్లతో పవర్ ప్లాంట్‌ను యుద్ధప్రతిపదికన పూర్తి చేశామని చెప్పారు.

**సూర్యాపేటకు వరలా జల్లు............**

సూర్యాపేటకు ముఖ్యమంత్రి కేసీఆర్ వరలా జల్లు కురిపించారు. మంత్రి జగదీష్‌రెడ్డి తన దృష్టికి తీసుకొచ్చిన కళాభారతి, నూతన పాల్‌టెక్నికల్ భవనాల నిర్మాణం, అర్‌ఎండిబీ గెస్ట్‌హౌజ్, క్రీడా పాఠశాలకు వెంటనే జీవో విడుదల చేసి ప్రత్యేక నిధులు కేటాయిస్తామని తెలిపారు. అంతే కాకుండా 100తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేశామని వాటి అభివృద్ధి కోసం ఒక్కో గ్రామ పంచాయతీకి రూ. 10లక్షలు అభివృద్ధి ప్రత్యేకంగా కేటాయిస్తామని దీంతో పాటు జిల్లాలోని 4మున్సిపాలిటిలలో ఒక్కోక్క దానికి రూ. 25కోట్లు సూర్యాపేట మున్సిపాలిటికి ప్రత్యేకించి రూ. 100కోట్ల రూపాయాలను కేటాయిస్తున్నట్లు సభలో వెల్లడించారు.

**పలు ప్రభుత్వ కార్యాలయాల ప్రారంబించిన ముఖ్యమంత్రి కేసీఆర్..........**

సూర్యాపేట నూతన కలెక్టరేట్ , జిల్లా పోలీస్ కార్యాలయం, ఇంట్రిగెటేడే మార్కెట్, మెడికల్ కళాశాలతో పాటు బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించారు. ముఖ్యమంత్రి వెంట జిల్లా కలెక్టర్ వెంకట్రావ్, జిల్లా ఎస్పీ రాజేందర్‌కుమార్, అదనపు కలెక్టర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఆనంతరం ప్రగతి నివేధిక సభ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, రోడ్డు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, హోంశాఖ మంత్రి మహూద్‌ఆలీ, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, సీఎస్ శాంతకుమారి, డీజీపీ మహేష్‌భగవత్, తుంగతుర్తి, ఆలేరు, భువనగిరి, కోదాడ, హుజూర్‌నగర్, దేవరకొండ, నకిరేకల్, నల్లగొండ, నాగర్జునసాగర్, మిర్యాలగూడ, మునుగోడు ఎమ్మెల్యేలు డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, సైదిరెడ్డి, చిరుమర్తి లింగయ్య, కంచార్ల భూపాల్‌రెడ్డి, నల్లబోతు బాస్కర్‌రావు, నోముల భగత్, పైళ్ల శేఖర్‌రెడ్డి, గొంగిడి సునిత, కుసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, రవీంద్రకుమార్, ఎమ్మెల్సీలు తంకేళ్లపల్లి రవీందర్‌రావు, ఎంసీ కోటిరెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, డీసీసీబీ ఛైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, జడ్పీ ఛైర్మన్‌లు గుజ్జ దీపిక, బండా నరేందర్‌రెడ్డి, ఎలిమినేటి సందీప్‌రెడ్డి పాల్గొన్నారు.



# సీఎం సభకు బయలుదేరిన బీఆర్ఎస్ నాయకులు








**నడిగూడెం/జాజిరెడ్డిగూడెం, తిరుమలగిరి, ఆగస్టు20(మనం న్యూస్):** సూర్యాపేట జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొనే జిల్లా ప్రగతి నివేదిక సభకు స్థానిక శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్ ఆదేశానుసారం మండలంలోని పలు గ్రామాల నుండి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. ఈసందర్భంగా ఎంపీపీ యాతాకుల జ్యోతి, మండల అధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డిలు జెండా ఊపి వాహనాలను తరలించారు.

**జాజిరెడ్డిగూడెంలో...** జాజిరెడ్డిగూడెం మండలానికి చెందిన వివిధ గ్రామాల బీఆర్ఎస్ నాయకులు సూర్యాపేట జరిగే సీఎం కేసీఆర్ బహిరంగ సభకు వెళాదిగా తరలివెళ్లారు. ఆయా కార్యక్రమంలో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మి, ర్సయ్యయాదవ్, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, కుంట్ల సురేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**తిరుమలగిరిలో............**సూర్యాపేటలో జరిగే సీఎం కేసీఆర్ సభకు తిరుమలగిరికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో మార్కెట్ చైర్మన్ కొమ్మినేని స్రవంతిసతీష్, బత్తుల శ్రీను, యాదగిరి, రోశయ్య, లక్ష్మయ్య, వెంకన్న ఉన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి



**మోత్కూర్, ఆగస్టు 20 (మనం న్యూస్) :** మోత్కూరు లో మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ జయంతి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారుఈ సందర్భంగా వారిని గుర్తు చేస్కుంటూ ఈ దేశంలో మరి మొట్టమొదట టెక్నాలజీని ప్రవేశపెట్టింది వారే అని జ్ఞాపకం చేసుకున్నారు. ఈ స్థాయిలో కంప్యూటర్రైషన్ ఇంకా ఈరోజు ఈ స్థాయిలో మొబైల్ టెక్నాలజీ ఉపయోగిస్తున్నారు అంటే దానికి రాజీవ్ గాంధీ వేసిన పునాదే కారణం. అదేవిదంగా ఈ దేశ భవిష్యత్తులో అందరికి భాగస్వామ్యం ఉండాలని ఓటింగ్ హక్కు ని 18 ఏండ్లకు తగ్గించిన ఘనత కూడా రాజీవ్ గాంధీ గారికి దక్కుతుంది. యువతను అని రంగాల్లో కూడా ముందుకు తీసుకెళ్లన్న ఉదేశ్యం తో ఓటు హక్కు కల్పించారు. ఈరోజు వారు లేకపోవడం చాలా బాధాకరమని వారు అందించిన సేవలకు నివాళులు అర్పించారుఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు మందుల సురేష్,గుండు శ్రీను,పల్లపు సమ్మయ్య,ఆలకుంట్ల రాజు, శ్రీరామ్,మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య



**మోత్కూర్, ఆగస్టు 20 (మనం న్యూస్) :** మోత్కూరు మండలం పాలడుగు గ్రామానికి చెందిన గుంటోజు ఉదయ్ (24) ఆదివారం ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం. పాలడుగు గ్రామానికి చెందిన గుంటోజు నర్సింహాచారి, ఉమారాణి దంపతులకు ఉదయ్, సాయి ఇద్దరు కుమారులు. ఉదయ్ తండ్రినర్సింహాచారి మూడేళ్ల క్రితం మృతి చెందగా తల్లీకుమారులు బతుకుదెరువు కోసం హైదరాబాద్ వెళ్లారు. ఉదయ్ నాచారంలో కార్పెంటర్ గా పని చేస్తున్నాడు. కాగా ఉదయ్ తండ్రి తద్దినం, గ్రామంలో బోనాల పండుగ కావడంతో రెండు రోజుల క్రితం వారంతా పాలడుగు వచ్చారు. తండ్రి తద్దినం పూర్తి చేసి ఆదివారం గ్రామంలో బోనాల పండుగ కావడంతో తల్లి ఉమారాణి బోనం ఎత్తుకుని చిన్న కుమారుడు సాయిని తీసుకుని గుడి వద్దకు వెళ్లింది. ఇంటి వద్దే ఉన్న ఉదయ్ వారు వెళ్లిపోగానే ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యచేసుకున్నాడు. అతను ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలు తెలియడం లేదు. మూడేళ్ల క్రితం భర్త మృతి చెందడం,ఇప్పుడు కొడుకు ఉదయ్ ఆత్మహత్య చేసుకోవడంతో తల్లి ఉమారాణి, తమ్ముడు సాయి కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. మోత్కూరు పోలీసులు సంఘటనా స్థలాన్ని సందర్శించి శవాన్ని పోస్టుమార్టం కోసం రామన్నపేట ఏరియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేశారు.

## రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు



**తిరుమలగిరి, ఆగస్టు20(మనం న్యూస్):** మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 79వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా తెలంగాణ చౌరస్తాలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మండల అధ్యక్షుడు నరేష్ మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ జీవితం నేటి యువతకు ఆదర్శమని దేశంలోనే ఐటీ రంగానికి పునాదులు వేసి సరికొత్త భవిష్యత్తుకు నాంది పలికరని కొనియాడారు. ప్రతి ఒక్కరు రాజీవ్ గాంధీ ఆశయలకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పేరాల వీరేష్, నాయకులు జమ్మిలాల్, అంబేద్కర్, అమరేందర్, మహ్మద్ ఆఫీజ్, గుగులోతు బాస్కర్, రంజాన్, రామోజీ, మల్లయ్య, రాములు, లింగయ్య, కృష్ణ, నాగరాజు, అశోక్, సర్జన్, విశేశ్వర్, యల్లయ్య, మల్లేష్, వంశీ, రాజీకుమార్, రాఖేష్, మహేష్, యశ్వంత్, వెంకట్, నరేష్, విజయ్, ఉపేందర్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల అరెస్ట్




**తిరుమలగిరి, ఆగస్టు20(మనం న్యూస్):** ప్రగతి నివేధన సభను అడ్డుకుంటారని ఉద్దేశంతో పట్టణంలోని కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేసి పోలీసులు బైండోవర్ చేశారు. అరెస్టయిన వారిలో మండల అధ్యక్షుడు వై. నరేష్, పేరాల వీరేష్, జమ్మిలాల్, మల్లయ్య తదితరులు ఉన్నారు.

## ఘనంగా అంజన్న వర్ధంతి



**తిరుమలగిరి, ఆగస్టు20(మనం న్యూస్):** మండల పరిధిలోని తాటిపాముల గ్రామంలో ప్రజాగాయకుడు ఆనాటి అక్షర సాంస్కృతిక సారథి నాయకుడు కారుపోతుల అంజన్న 28వ వర్ధంతిని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అంజన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఆపార్టీ మండల కన్వీనర్ ఉప్పలయ్య, కడెం లింగయ్య, అబ్రహ్మం, సోమయ్య, వెంకటయ్య, రాజీకుమార్, యాదగిరి, కృష్ణ, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**నల్గొండ- ఆగస్టు 20 (మనం ప్రతినిధి):** భారత మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు నల్లగొండ జిల్లా కేంద్రం, హైదరాబాదు రోడ్డు లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.పట్టణ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన రాజీవ్ గాంధీ దేశ అభివృద్ధికి చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.డిసిసి అధికార ప్రతినిధి పాశం నరేష్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి మాట్లాడుతూ..ఇందిరా గాంధీ దారుణ హత్య అనంతరం క్లిష్టమైన పరిస్థితులలో, 40 సంవత్సరాల వయసు లోనే భారతదేశ పగ్గాలను చేపట్టిన రాజీవ్ గాంధీ భారతదేశాన్ని సాంకేతికంగా అభివృద్ధి పరచడానికి విప్లవాత్మకమైన సంస్కరణలు ప్రవేశపెట్టాడు.టెలికాం మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగాలలో ప్రవేశపెట్టిన సంస్కరణలతో ప్రస్తుతం భారతదేశ దేశాలతో పోటీ వడగలుగుతున్నది.యువత ప్రాధాన్యతను గ్రహించి 18 సంవత్సరాల వయోజనులకు ఓటు హక్కు కల్పించాడు.పంచాయతీరాజ్ వ్యవస్థను ప్రతిష్టపరచడానికి గ్రామపంచాయతీలకు నేరుగా నిధులు అందించాడు.రాజకీయ అస్థిరతకు కారణం అవుతున్న పార్టీ ఫిరాయింపులను నిరోధించడానికి ఫిరాయింపుల నిరోధక చట్టం తెచ్చాడు.కల్లోల పరిస్థితులు ఎదుర్కొంటున్న కాశ్మీర్, పంజాబ్, అస్సాం రాష్ట్రాలలో తాను అధికారం చేపట్టిన అనంతరం సాధారణ పరిస్థితులు నెలకొల్పి ఎన్నికలు జరిపించి ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ఏర్పరిచినాడు.దక్షిణ ఆసియా లో శాంతి పరిరక్షణ కోసం, శ్రీలంక



అంతర్గత సమస్యను పరిష్కరించడానికి శాంతి పరిరక్షణ దళాలను పంపించి మన దేశాన్ని పెద్దన్న స్థానంలో నిలిపాడు.భారతదేశాన్ని సాంకేతికంగా, ఆధునికంగా అభివృద్ధి పదం లో నడిపించిన గొప్ప విజన్ కలిగిన మహా నాయకుడు రాజీవ్ గాంధీ అని వక్తలు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు జూకూరి రమేష్ఎం,డి ఖలీల్, ఎండి అఫ్జల్ ఖాన్, సైదిరెడ్డి, కత్తుల కోటి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రభాస్ యోజన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**వలిగొండ, ఆగస్టు 20 (మనం న్యూస్) :** వలిగొండ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా భువనగిరి నియోజకవర్గానికి కర్ణాటక రాష్ట్రం చించొలి నియోజకవర్గ శాసనసభ సభ్యులు అవినాష్ జాదవ్ వస్తున్నా సందర్భంగా వలిగొండ మండలానికి 22 ఆగస్టు 2023 మంగళవారం రోజు విచేస్తున్నారు. ఈ కార్యక్రమ సన్నాహాక సమావేశం మండల అధ్యక్షులు నాగేలి సుధాకర్ ఆద్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి చందా మహేందర్ సీఎన్ రెడ్డి, దంతురి సత్తయ్య, రాచకొండ కృష్ణ, కనతల అశోకరెడ్డి, కందుల తనిషా, బచ్చు శ్రీనివాస్, బోళ్ల సుదర్శన్, అంతటి పాండు, వెలిమినేటి వెంకటేశం, దయ్యాల వెంకటేశం, రేగురి అమరేందర్, జక్క నర్సిరెడ్డి, హరీష్, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి



**త్రిపురారం, ఆగస్టు 20 మనం న్యూస్:** త్రిపురారం మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ గారి జయంతి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లిముడిమల్ల బుచ్చి రెడ్డిలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడినది. ఇట్టి కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధనావత్ భాస్కర్ నాయక్ , ఎంపీపీ గౌరవ సలహాదారుడు అనుముల శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బిట్టు రవికుమార్, చిలుముల శ్రీను, వైస్ ఎంపీపీ అవి రెండ్ల మట్టయ్య గారు, సర్పంచులు అవి రెండ్ల వీరయ్య, కిషన్ నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నేనావత్ ధర్మానాయక్, జిల్లా ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ కూరపాటి సైదులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ మెంబర్ అమరేందర్ రెడ్డి, బుసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పిబి రవి, కొండ భాస్కర్, సల్లి కంటి బాలకృష్ణ ,బాల్తి రామకృష్ణ, బాల్తి లక్ష్మయ్య, జొన్నలగడ్డ వెంకట్ రెడ్డి గారు, సింగం వెంకన్న, గుండెబోయిన రామ్మూర్తి ,గంగుల సూరయ్య, సింగం దుర్గయ్య ,కొండా రమేష్ ,కందుకూరి తరుణ్, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చందులాల్ ను సత్కరించిన కాసం వెంకటేశ్వర్లు



**ఆత్మకూర్(ఎం), ఆగస్టు 20 (మనం న్యూస్):** భారతీయ జనతా పార్టీ జాతీయ పార్టీ పిలుపుమేరకు రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రావస్ యోజన కార్యక్రమంలో భాగంగా నేడు ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గం విచ్చేసిన కర్ణాటక ఎమ్మెల్యే చందులాల్ మౌలాని శాలువాతో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కసం వెంకటేశ్వర్లు సత్కరించారు.అసెంబ్లీ నియోజకవర్గం స్థాయి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాబోయే రోజులలో ఆలేరులో తెలంగాణలో కిషన్ రెడ్డి నాయకత్వంలో ఎగిరేది కాషాయ జెండా అని ధీమా వ్యక్తం చేశారు. ఆలేరు నియోజకవర్గంలో భూ కబ్జాలు, దోపిడీలు జరుగుతున్నాయని అన్నారు. ఈ ప్రాంత ప్రజల రైతులకు సరిపడా ఎరువులు కూడా సరఫరా చేయలేని దుర్మార్గ పరిస్థితిలో ఈ ప్రభుత్వ పాలకులు ఉన్నారని అన్నారు.

## రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులర్పించిన బీర్ల ఐలయ్య



**ఆత్మకూర్(ఎం), ఆగస్టు 20 (మనం న్యూస్):** రాజీవ్ గాంధీ జయంతి సంధర్భంగా ఆత్మకూరు మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, ఎంపీపీ తండా మంగమ్మ శ్రీశైలం, వైస్ ఎంపీపీ పద్మ పాపయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధులు, బిసి సెల్ అధ్యక్షుడు హన్మంత, ఓబీసీ సెల్ అధ్యక్షుడు ఉప్పలయ్య, సర్పంచ్ జన్నాయికోడ్ నగేష్, కాంగ్రెస్ నాయకుడు పరకాల అంజయ్య, యూత్ నాయకులు, చిత్తరి అనిల్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ రాగి సహదేవ్ కు గౌరవ డాక్టరేట్

- జర్నలిజం. కవిత్వం.సామాజిక సేవలకు విశిష్ట గుర్తింపు........
- చెన్నైలో జీవ థియోలాజికల్ ఓపెన్ యూనివర్సిటీ 14వ స్నాతకోత్సవం లో ' డాక్టర్ ఆఫ్ లిటరేచర్ ' అవార్డ్ స్వీకరణ.....



**యాదగిరిగుట్ట ఆగస్టు20 (మనం న్యూస్):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట కు చెందిన సీనియర్ జర్నలిస్ట్ రాగి సహదేవ్ ను డాక్టర్ ఆఫ్ లిటరేచర్ అవార్డ్ వరించింది. చెన్నైలో జీవ థియోలాజికల్ ఓపెన్ యూనివర్సిటీ తమ 14వ స్నాతకోత్సవం లో ఆయనకు గౌరవ డాక్టరేట్ ను ప్రదానం చేసారు. ఎంపవర్ మైండ్స్ ఎడ్యుకేషన్ సొల్యూషన్స్ (ఎల్ ఎల్ పి) ఫౌండర్ చైర్ విమెన్ డాక్టర్ లతా మూర్తి, ఉభయ తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలకు సేవలందిస్తున్న అపిటికో లిమిటెడ్ బిజినెస్ ఆఫీసర్, రూపేష్ గ్రూప్ ఆఫ్ కంపెనీ చైర్మన్, ఎండి డాక్టర్ కండ్ల గుంటి బాబు తదితరులు స్నాతకోత్సవ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.1981లో డెక్కన్ క్రానికల్, ఆంధ్రభూమి, ఉదయం దినపత్రికలలో పత్రికా రచన (జర్నలిజం) ప్రారంభించిన రాగి సహదేవ్ అంచెలంచెలుగా ఎదిగారు. రాజధాని హైదరాబాద్ లో ఉషోదయం, కృష్ణాపత్రిక,నేటి మనదేశం, స్కైలైన్, ప్రజాపోరాటం తదితర ఆంగ్ల, తెలుగు దినపత్రికలు,పలు వార్తా సంస్థలలో స్టాఫ్ రిపోర్టర్, చీఫ్ రిపోర్టర్, చీఫ్ సబ్ ఎడిటర్, రెసిడెంట్ ఎడిటర్ గా నాలుగు దశాబ్దాలకు పైగా పత్రికా రచనలో నిమగ్నమై న రాగి సహదేవ్ తన వృద్ధాప్యంలో నూ యాదగిరిగుట్ట ఆంధ్రప్రభ గ్రామీణ విలేకరిగా ప్రస్తుతం పనిచేస్తున్నారు. గతంలో విశాఖలో ' యాదాద్రి పత్రికారత్న ' అవార్డును ఆయన అందుకున్నారు.యాదగిరిగుట్ట జంటకవులు గా ప్రసిద్ధిస్థానిక జర్నలిస్ట్ , తెలంగాణ మాండలిక కవి చెన్నోజు ఉప్పలాచారి తో కలిపి ' యాదగిరిగుట్ట జంటకవులు ' గా ఆచార్య దివాకర్ల వెంకటావధాని చే బిరుదాంకితులైన రాగి సహదేవ్ తెలంగాణ మాండలికంలో నాటికను రచించి,ముద్రించి రాష్ట్రవ్యాప్తంగా ప్రదర్శించి పలు అవార్డులు పొందారు. ' కవితా జానపదం ' పుస్తకాన్ని వెలువరించారు. అదేవిధంగా స్థానికంగా సామాజిక సమస్యల పోరాటాలలో ఆయన భాగస్వామ్యులయ్యారు.ప్రముఖుల అభినందనలు ఆశ్రమ పీఠాధిపతి బోధానందగిరి స్వామిజీ, కవులు, జర్నలిస్టులు తదితరులు ఆయనను ఈ సందర్బంగా అభినందించారు.

## పల్లెర్ల లో దొంగల హల్ చల్



**ఆత్మకూర్(ఎం), ఆగస్టు 20 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ ఎం మండలం పల్లెర్ల గ్రామంలో వంటి పెంటి మాధవరెడ్డి ఇంట్లో గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. ఇంట్లో మూడు తులాల బంగారం, 60 వేల రూపాయల నగదు పోయాయని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు




**బీబీనగర్: ఆగష్టు20, (మనం న్యూస్) :** మండల కేంద్రంతో పాటు కొండమడుగు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ భువనగిరి నియోజకవర్గ ఇంచార్జీ పంజాల రామాంజనేయులు గౌడ్, పార్టీ రాష్ట్ర నాయకుడు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ లు హాజరై రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. నవభారత నిర్మాణానికి రాజీవ్ గాంధీ పునాది వేశారని, కంప్యూటర్, టెలికాం విప్లవం ద్వారా దేశంలో ఐటీ రంగాన్ని గ్రామ గ్రామానికి టెలిఫోన్ సదుపాయం, పంచాయతీరాజ్ చట్టం ద్వారా గ్రామాలు అభివృద్ధి చెందడానికి బాటలు వేశారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకుడు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, మాజీ జడ్పీటీసీ సందిగారి బస్వయ్య, పార్టీ మండల అధ్యక్షుడు సురకంటి సతిరెడ్డి, కొండమడుగు సర్పంచ్ కడెం లతారాజేష్ బాబు, నాయకులు పంజాల ఆంజనేయులు గౌడ, గోద శ్రీనివాస్ గౌడ్, సుర్వి వేణు గౌడ్, గుండు బస్వయ్య, రంగ గోపాల్ గౌడ్, దేశం శ్రీనివాస్ గౌడ్, లోకదాసు ఉప్పలయ్య, దేశం ముత్యాలు, బండమీది శ్రీరాములు, గంజి సాయి, శ్రీకాంత్, తోటకూరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉడతలపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గా సిలుముల రాజు



**చండూర్- ఆగస్టు 20( మనం న్యూస్ ):**

ఆదివారం రోజు చండూరు మండలం ఉడుతలపల్లి గ్రామంలో చండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోడి గిరిబాబు మరియు ఉడుతలపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకుల ఆధ్వర్యంలో గ్రామ శాఖ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఉడుతలపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా సిలుముల రాజు, ప్రధాన కార్యదర్శి బుషిపాక శంకర్, ఉపాధ్యక్షుడు మేరుగు యాదయ్య, పురకరం కృష్ణయ్య, సహాయ కార్యదర్శిగా కారింగు అంజయ్య, కావలి వెంకటేశం, కోశాధికారిగా కావలి నరసింహ, కార్యవర్గ సభ్యులుగా బొమ్మరగొని శేఖర్, కావలి యాదయ్య, చంద్రశేఖర్, కావలి ఈదయ వారిని ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో వంగూరు యాదయ్య, బీసీ సెల్ చండూరు మండల అధ్యక్షుడు బురకల దశరథ, బెల్లంకొండ శేఖర్, సోమలింగస్వామి, ఎస్ కే ఖలీల్, జావేద్, నేరెళ్ల పాండు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే సునీత ఆర్థిక సాయం



**గుండాల,** మండలంలోని కొత్త పెల్లి గ్రామానికి చెందిన బాదే సంజీవ, బాదే మరియమ్మ లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మృతుల కుటుంబాలకు ఆదివారం రోజున ప్రభుత్వ విప్పు ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సహకారంతో ఇరువురి కుటుంబాలకు 5000 రూపాయల చొప్పున ఆ గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు అందజేశారు.

## సూర్యాపేట ప్రగతి నివేదన సభకు భారీగా తరలిన టిఆర్ఎస్ శ్రేణులు:చింతా కవిత రాధారెడ్డి




**కోదాడ,ఆగష్టు 20మనం న్యూస్:**తెలంగాణ ఉద్యమ వీరుడు,తెలంగాణ రాష్ట్ర స్వాప్నికుడు,సాధకుడు అధినేత సీఎం కేసీఆర్ ప్రగతి నివేదన సభకు కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశాల మేరకు కోదాడ ఎంపీపీ చింతా కవితా రాదారెడ్డి నేతృత్వంలో భారీగా బయలుదేరిన కోదాడ మండల బీఆర్ఎస్ నాయకులు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోదాడ మండల పరిధిలోని అన్ని గ్రామాల నుండి ప్రజలు స్వచ్ఛందంగా కేసీఆర్ సభకు తరలిరావడం జరిగిందని అన్నారు. కోదాడ నియోజకవర్గంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ సహకారతో మళ్ళీ గులాబీ జెండా ఎగరడం ఖాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ మండల పరిధిలోని అన్ని గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు గ్రామ శాఖ అధ్యక్షులు,జడ్పిటిసిలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చండూరులో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**చండూరు, ఆగస్టు 20( మనం న్యూస్ ) :** దేశ మాజీ ప్రధానమంత్రి వర్యులు రాజీవ్ గాంధీ గాంధీ గారి 79వ జయంతిని చండూర్ మున్సిపల్ కేంద్రంలో ఉన్న స్థానిక రాజీవ్ గాంధీ విగ్రహానికి చండూర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డేపల్లి భాస్కర్ సాగర్ గారి ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలవేసి వారికి ఘన నివాళులు అర్పించడం జరిగింది. అలాగే రాజీవ్ గాంధీ గారు దేశానికి చెందిన సేవలను పట్టణాధ్యక్షుడు కొనియాడారు. రాజీవ్ గాంధీ గారు 40 ఏండ్ల వయసులోనే దేశ ప్రధానిగా దేశానికి ఎంతో సేవ చేశారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పన్నాల లింగయ్య యాదవ్, బొమ్మరబోయిన వెంకటేశం, కట్ట అంజయ్య, మండల అధ్యక్షులు రఫీ, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు గండూరి నరసింహ, ఎల్ పట్టణ అధ్యక్షులు ఇరిగి శంకర్, దేవా, శంకర్, నరేందర్, మధు, రాజు సాగర్, శ్రీను, యాదయ్య, జన్ను, పంగ రామకృష్ణ, సంగెపు సురేష్, నాగేంద్ర, సురేష్, చొప్పరి లింగయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో ఎమ్మెల్యే పర్యటన

**చింతపల్లి**

**ఆగస్టు 20 ( మనం న్యూస్):**

చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామంలో గౌడ సంఘం కమ్యూనిటీ హాల్, రిజర్వాయర్ ఎదురుగా పద్మశాలి కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ హాజరవుతున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి ఆదివారం తెలిపారు. పార్టీ శ్రేణులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే పర్యటన విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

## ప్రజా చైతన్య యాత్ర ను జయప్రదం చేయండి

### – గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ శ్రీరాం నాయక్



**అడవిదేవులపల్లి, ఆగస్టు 20, (మనం న్యూస్ ):** ఈ నెల 22 న అడవిదేవులపల్లి మండలం లో జరిగే ప్రజా చైతన్య యాత్ర ను జయప్రదం చేయాలనీ టీజీఎస్ రాష్ట్ర కార్యదర్శి రమావత్ శ్రీరాం నాయక్ పిలుపునిచ్చారు. యాత్ర విజయవంతం కోసం ఆదివారం అడవిదేవులపల్లి మండల పరిధిలోని ముదిమణిక్యం, గోన్య తండా, దుద్య తండా, జిలకర కుంట తండా, కొత్తూరు, చింత చెట్టు తండా, మొల్కచర్ల, చిట్యాల గ్రామాలలో జరిగిన సిపిఎం ముఖ్య కార్యకర్తలు, మరియు ప్రజాసంఘల సమావేశం పై ప్రచార%శీ% నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగన్న చైతన్య యాత్రలో పాల్గొంటున్నారని ఈ యాత్ర కు ప్రజానీకం పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరినారు . పాలకులు అవలంభించే ప్రజా వ్యతిరేక విధానాల వలన ప్రజలు అనేక సమస్యలు ఎదురుకుంటున్నారాని, నిరుద్యోగం, ధరల పెరుగుదలు , రైతంగా సమస్యలు, పోడు భూములు సేద్యం చేస్తున్న రైతులందరికీ హక్కు పత్రాలు ఇవ్వకపోవడం, బిజెపి అవలంబించే మతోన్మాద విధానాల వలన జనాలు సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. కావున వారి సమస్యలు తీర్చడం కోసం ప్రజా పోరాటాలు నిర్వహించడానికి ప్రజా చైతన్య యాత్ర ఈ మండలానికి వస్తుందని యాత్రను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధీరావత్ రవి నాయక్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్, రాగిరెడ్డి మంగా రెడ్డి, మండల కార్యదర్శి జిటంగి సైదులు, శివ, సర్వయ్య, రాంబాబు, కోటి, హనుమంతు పాల్గొన్నారు

## రాజీవ్ గాంధీ కి ఘన నివాళి



**గుండాల,ఆగస్టు 20( మనం న్యూస్ ):** మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా మండల కేంద్రంలో ని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం రోజున మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏలూరు రామ్ రెడ్డ ఎంపీటీసీ కొర్నే నరేష్ మండల కో ఆప్షన్ నెంబర్ ఎండి షర్ఫుద్దీన్ మైనార్టీ సెల్ ఎండి సిరాజుద్దీన్ పొన్నగాని నారాయణ పొడిచేటి వెంకన్న సూదగాని రామచంద్రు అత్తి సత్తయ్య చిందం ప్రకాష్ మధు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## బీబీనగర్ పెద్ద చెరువు సుందరీకరణ పనులకు నేడు శంకుస్థాపన

**బీబీనగర్: ఆగష్టు20, (మనం న్యూస్) :** మండల కేంద్రంలోని పెద్ద చెరువు కట్ట సుందరీకరణ పనులకు సోమవారం(నేడు) ఉదయం 9 గంటలకు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ మండల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు హాజరవ్వాలని కోరారు.

# బూట్ల సవ్వడి లేని తెలంగాణ అన్నారు పోలీసులతో నిర్బంధాలు ఎందుకు చేస్తున్నారు

## :గులాబీ చీడ కేసీఆర్ మాజీ మంత్రి మాజీ ఎంపీ రవీంద్ర నాయక్

**కోదాడ,ఆగష్టు 20మనం న్యూస్:**తెలంగాణ రాష్ట్ర ప్రజల సొమ్మును దోచుకుంటున్న సీఎం కేసీఆర్ ఆర్థిక నేరగాడని ఆర్థిక నేరాల కింద సీఎం కేసీఆర్ ను వెంటనే అరెస్టు చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు మాజీ మంత్రి మాజీ ఎంపీ రవీంద్ర నాయక్ చెప్పారు.ఆదివారం కోదాడ పట్టణంలోని బిజెపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు విజయవాడ నుండి హైదరాబాద్ కు వెళుతుండగా పోలీసులు తనను కోదాడలోనే అడ్డుకున్నారని బూట్ల సవ్వడి లేని తెలంగాణ ఏర్పాటు చేస్తామని ఇప్పుడు పోలీసులతో నిర్బంధాలు ఎందుకు చేపిస్తున్నారు అని ప్రశ్నించారు.అవినీతికి పాల్పడితే రాళ్లతో కొట్టాలని అన్న కెసిఆర్ నేడు అవినీతి చేస్తూ తెలంగాణ ప్రజలకు భయపడి బాత్రూం కి కూడా బుల్లెట్ ప్రూఫ్ ఏర్పాటు చేసుకున్నారని ధ్వజమెత్తారు.ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు దళితునికి సీఎం పదవి,మూడు ఎకరాల భూమి,ఇంటికో ఉద్యోగం,కేజీ టు పీజీ హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు 29 లక్షల కోట్ల రాష్ట్ర బడ్జెట్ దిగమింగారని విమర్శించారు.కాగ్ నివేదిక సహితం తెలంగాణ రాష్ట్రంలో అవినీతి జరిగిందని వెల్లడించిందన్నారు.ఆర్థిక నేరం కింద సీఎం కేసీఆర్ ని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.కెసిఆర్ కుటుంబం లక్షల కోట్లు మింగుతూ ఫామ్ హౌస్ కట్టించుకున్నారని ఆ కుటుంబానికి ఇన్ని ఫామ్ హౌస్ లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు.గవర్నర్ కు



ప్రోటోకాల్ ఇవ్వకుండా మహిళాని చూడకుండా అవమానాలకు గురి చేస్తున్నారన్నారు హైదరాబాదులో జరిగిన సభలో ప్రధాని మోడీ కెసిఆర్ అవినీతి కుటుంబానికి ఉచ్చు బిగిస్తున్నామని చెప్పారని అది త్వరగా చేయాలని కోరారు.కాళేశ్వరం ప్రాజెక్టు మిషన్ భగీరథ పథకాల్లో 1500 కోట్లు అవినీతి జరిగిందన్నారు.రాష్ట్రంలో ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదని కళ్యాణ్ లక్ష్మీ షాదీ ముబారక్ రైతుబంధు ఆగిపోతున్నాయన్నారు.తాను కెసిఆర్ కంటే సీనియర్ రాజకీయ నాయకుడిని నాడు సీఎం కేసీఆర్ దివాలా తీసి నేడు ముఖ్యమంత్రి అయి లక్షల కోట్లు సంపాదించారని విమర్శించారు.కెసిఆర్ ఉసు అంటే పోలీసులు డిస్కో అంటున్నారని ఎద్దేవ చేశారు.రాబోయే ఎన్నికల్లో కెసిఆర్ అవినీతిని ఎండగట్టి రాష్ట్రంలో అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు.నియోజకవర్గ ఇన్చార్జి కనగాల నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఓ వి రాజు,ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బోలిశెట్టి కృష్ణయ్య,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కిరాజు యశ్వంత్,బిజెపి పట్టణ అధ్యక్షులు సాతులూరి హనుమంతరావు, పుల్లయ్య,కృష్ణంరాజు పాల్గొన్నారు

## వలిగొండలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి



**వలిగొండ, ఆగస్టు 20 (మనం న్యూస్):** వలిగొండ మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్వీట్ల పంపిణీ కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ వాకిటి అనంతరెడ్డి, నాయకులు తుమ్మల యుగంధర్ రెడ్డి, పలుసం సతీష్ గౌడ్, పబ్బు శ్రీనివాస్ గౌడ్, బడుగు సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బత్తిని నాగేష్ గౌడ్, పాలకూర వెంకటేశం, బెలిదే శ్రీనివాస్, మునికుంట్ల అశోక్, సయ్యద్ బాబా, పంజాల రమేష్ గౌడ్ అప్పిశెట్టి నరేందర్, పూసకూరి లింగస్వామి, కుందారపు శివ, గొలుసుల దుర్గా, చినపాక నరేంద్ర, మైసొల్ల వినోద్ పాల్గొన్నారు.

# మోత్కూరును రెవెన్యూ డివిజన్ చేయాలి అఖిలపక్షం రౌండ్ టేబుల్ సమావేశంలో నాయకుల డిమాండ్

## -సమావేశం లో మాట్లాడుతున్న గిడంగుల మాజీ చేర్మెన్ మందుల సామెల్



**మోత్కూర్ , ఆగస్టు 20 (మనం న్యూస్) :** మోత్కూరు కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని అఖిలపక్షం నాయకులు డిమాండ్ చేశారు. మోత్కూరును రెవెన్యూ డివిజన్ చేయాలని కోరుతూ అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆదివారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని సాయిరాం డిగ్రీ కాలేజీ ఆవరణలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ మందుల సామేల్ మాట్లాడుతూ జిల్లాలో, నియోజకవర్గాల్లోమోత్కూరు ప్రాంతం వెనుకబడి ఉందని, ఈ ప్రాంతం అభివృద్ధి చెందడం కోసం ప్రభుత్వం మోత్కూరు, అడ్డగూడూరు, గుండాల, ఆత్మకూరు(ఎం) మండలాలను కలిపి మోత్కూరు కేంద్రంగా రెవెన్యూ ఏర్పాటు చేయాలని, రెవెన్యూ డివిజన్ ఏర్పడితే మోత్కూరు నియోజకవర్గంగా ఏర్పడుతుందని, వంద పడకల ఆస్పత్రి, పోస్టుమార్టం సదుపాయం, కోర్టు, ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, ఐటీఐ కాలేజీ లాంటి సౌకర్యాలుఏర్పడతాయన్నారు. ప్రభుత్వం మరిన్ని కొత్త మండలాలు, రెవెన్యూ డివిజన్ కేంద్రాలు ఏర్పాటు చేసే ఆలోచన చేస్తున్నందున మోత్కూరును రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేస్తే ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకు మంచి పేరు వస్తుందని, ఎమ్మెల్యే కూడా అందుకు సహకరించాలని కోరారు. తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంత్ చారి మండలం కావడంతో ఈ ప్రాంత అభివృద్ధికి రెవెన్యూ డివిజన్ ఏర్పాటుచేయాల్సిందేనని నాయకులంతా ముక్తకంఠంతో కోరారు. రెవెన్యూ డివిజన్ సాధన కోసం దశలవారీ పోరాట కార్యక్రమాలు నిర్వహించాలని అఖిలపక్షం నాయకులు సమావేశంలో తీర్మానించారు. సమావేశం జరుగుతుండగా బీఆర్ఎస్ కార్యకర్తలు కొందరు అక్కడకు వచ్చి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ మందుల సామేల్ గోబ్యాక్ అంటూ నినాదాలు చేశారు. పార్టీలో, ప్రభుత్వంలో ఉన్నప్పుడు డివిజన్ ఏర్పాటు కోసం ఎందుకు ప్రయత్నించలేదని, అఖిలపక్షం సమావేశం ఎందుకు నిర్వహించలేదని ప్రశ్నించారు. స్థానికఎమ్మెల్యే కూడా మోత్కూరు డివిజన్ సాధనకు కృషి చేస్తున్నారని, ఎమ్మెల్యేను, ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికే ఇలాంటి సమావేశాలు నిర్వహిస్తున్నారని విమర్శించారు. అఖిలపక్షం నాయకులు, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుని ఉద్రిక్తతకు దారితీయడంతో స్థానిక పోలీసులు కలుగజేసుకుని ఇరువర్గాలను అక్కడి నుంచి పంపించారు. అఖిలపక్షం సమావేశంలో అవిశెట్టి అవిలిమల్లు, బొల్లు యాదగిరి, బయ్యాని రాజు, బుర్ర శ్రీనివాస్, సూదగాని పాండు, కారుపోతుల వెంకన్న, యానాల దామోదర్ రెడ్డి, అన్నెపు వెంకట్, కూరపాటి రాములు, దామరోజు సత్యనారాయణచారి, సజ్జనం మనోహర్, పుల్కరం మల్లేష్, కూరెళ్ళ శ్రీరాములు, ఎండి.గాలిబ్, అవిశెట్టి రామచంద్రు, ఉయ్యాల అంజయ్య, సుదగాని రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేసిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**మునుగోడు ఆగష్టు 20(మనం న్యూస్) :** మండల కేంద్రంలోని కొరటికల్ గ్రామానికి చెందినఅన్నం కృష్ణ ఇటీవల పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు విషయం తెలుసుకున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదివారం రోజున కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసీ అనంతరం 2 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందించాడు. ఈ కార్యక్రమంలో బూడిద లింగయ్య యాదవ్ కొంపల్లి సర్పంచ్ జాల వెంకన్న, మందుల బీరప్ప, ఎండి అన్వర్ ,పందుల భాస్కర్, భవనం మధుసూదన్ రెడ్డి, జక్కుల శ్రీను, బోడిగ అశోక్, ఈద పవన్, తదితరులు పాల్గొన్నారు.

# మేడి ప్రియదర్శిని ని హౌస్ అరెస్ట్ చేసిన పోలీస్ లు



**చిట్యాల, ఆగస్ట్ 20(మనం న్యూస్ ):**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సూర్యాపేట పర్యటనలో భాగంగా బి ఎస్ పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని హౌస్ అరెస్ట్ చేసిన చిట్యాల ఎస్ ఐ మరియు సిబ్బంది.

# రానున్న ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలి..!

## - బీజేపీ ఎమ్మెల్యే అతుల్ గార్గే



**మిర్యాలగూడ, ఆగష్టు 20 (మనం న్యూస్) :** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని ఉత్తరప్రదేశ్ (ఘజియా బాద్) ఎమ్మెల్యే అతుల్ గార్గే అన్నారు. ఆదివారం స్థానిక చౌదరి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ప్రవాస్ యోజన కు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో పాటు ఏకపక్షంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల తీరుపై ప్రజాక్షేత్రంలో ప్రశ్నించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు, ఇతర పేద వర్గాలకు మేలు చేసే విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని కోరారు. పార్టీ జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షులు రేపాల పురుషోత్తం రెడ్డి, పట్టణ అధ్యక్షులు దొండపాటి వెంకట్ రెడ్డి , రాష్ట్ర నేతలు పల్నాటి వెంకట్ రెడ్డి, రాష్ట్ర కిసాన్ మోర్చా కోశాధికారి కన్మంత రెడ్డి అశోక్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు సీతారాంరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పులి విద్యసాగర్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షులు కొండేటి సరిత, ఓబీసీ ఉపాధ్యక్షులు కొండేటి శేఖర్, ప్రధాన కార్యదర్శి చిలుకూరి శ్యామ్, రాష్ట్ర బీజేవైఎం లీడర్ కొండల్ ,జానకి రామ్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ రవి, గొంగటి నరసింహ రెడ్డి తదితరులున్నారు.

# విద్యారంగం సమస్యల పరిష్కారం కై నేడు చలో కలెక్టరేట్ విజయవంతం చేయండి

**– జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్**

**మాడుగుల పల్లి ఆగస్టు 20 ( మనం న్యూస్ ):** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మాడ్గుల పల్లి మండల మహసభ ఆదివారం మాడ్గులపల్లి మండల కేంద్రంలో నిర్వహించడం జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యారంగం సమస్యల పరిష్కారం చేయడంలో ఘోరంగా విఫలం అయ్యిందని అన్నారు. విద్యార్థుల అమరవీరుల త్యాగాలతో వచ్చిన తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులను ఏమాత్రం పట్టించుకోవడం లేదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పేపర్ ప్రకటనలో పేద మధ్యతరగతి విద్యార్థులు వుండే %ాజ,ా, దీజ% సంక్షేమ వసతి గృహాలకు మరియు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల లకు, గురుకుల పాఠశాల లకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచుతున్నామని పత్రిక చేసి ఆచరణలో మరచిపోయారు. తక్షణమే పేద విద్యార్థుల కడుపులు నింపాలంటే తక్షణమే ముఖ్యమంత్రి మెస్ చార్జీలు పెంచిన జీవోను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత మూడు సంవత్సరాలుగా 5177కోట్ల స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా %ాజ,ా,దీజ%మైనార్టీ పేద మధ్యతరగతి విద్యార్థుల చదువులపై నీళ్ళు చల్లుతున్నారు. తక్షణమే పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ ఫీజు రీయంబర్స్ మెంట్ విడుదల చేయాలని హెచ్చరించారు. రాష్ట్రంలో వున్న గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలని భవిష్యత్తులో రాబోయే ఎన్నికల్లో విద్యారంగం సమస్యలు పరిష్కారం చేయకపోతే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి కేసిఆర్ కి గత పాలకులకు పట్టిన గతే పడుతుందని అన్నారు.



విద్యారంగ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని చేపట్టే చలో కలెక్టరేట్ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభ లో జిల్లా సహాయ కార్యదర్శి కోర్ర సైదా నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు పుల్లెంల శ్రీకర్, పతాని శ్రీను, మండల నాయకులు కొడదల రాజశేఖర్, వేములపల్లి మండల కార్యదర్శి సంపత్, మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్ష కార్యదర్శులు పవన్, ప్రవీణ్ ను గిరీష్ ,శివ, సుశాంత్ రెడ్డి ,గోపి,సంజీవ ,రవివర్మ , సాయి శేఖర్ అభి తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్ సందర్శించిన నల్గొండ అదనపు కలెక్టర్



**నాగార్జునసాగర్ ఆగస్టు 20 మనం న్యూస్:** ప్రపంచ పర్యాటక కేంద్ర మైన నాగార్జునసాగర్ ను ఆదివారం నల్గొండ జిల్లా అదరపు కలెక్టర్ హేమంత్ పాటిల్ కుటుంబ సమేతంగా సందర్శించారు. ఈ సందర్భంగా అదరపు కలెక్టర్ కు డిప్యూటీ తాసిల్దార్ శరత్ చంద్ర, పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు . ఆ తర్వాత హేమంత్ పాటిల్ నాగార్జున కొండకు బయలుదేరి అక్కడ పురావస్తు శాఖ మ్యూజియాన్ని సందర్శించి అక్కడి బుద్ధుని విశేషాలు తెలుసుకున్నారు ఆ తర్వాత నాగార్జునసాగర్ ప్రాజెక్టును, బుద్ధ వనాన్ని సందర్శించి అక్కడ బౌద్ధ వారసత్వ థీమ్ పార్కును,స్థూపాన్ని శిల్పాలను, వాటి ప్రాముఖ్యతను అడిగి తెలుసుకున్నారు కార్యక్రమంలో నాగార్జునసాగర్ టూరిస్ట్ గైడ్ గౌటి సత్యనారాయణ, రెవెన్యూ సిబ్బంది నజీర్ బాబా,సైదులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**వలిగొండ, ఆగస్టు 20 (మనం న్యూస్):** మండల పరిధిలోని అరూర్ గ్రామానికి చెందిన చిలకమర్రి కనకాచారి తల్లి అనారోగ్యం కారణం చేత మృతి చెందింది. ఈ సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులకు ఆదివారం జడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా బండారు చిన్న నరసింహారెడ్డి 2000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుక్క ముత్యాలు, గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ, బండారు మైపాల్ రెడ్డి, పరమేష్ కన్నయ్య, ఎస్ఎంసి చైర్మన్ కనుకల మల్లేశం, వార్డు నెంబరు వేముల ఎట్టయ్య, బుర్ర శ్రీకర్, బాల్ నరసింహ, పరమేష్ పాల్గొని నివాళులర్పించారు.

## బీర్ల ఐలయ్యకు ఘన స్వాగతం పలికిన పారుపల్లి గ్రామస్థులు



**ఆత్మకూర్(ఎం), ఆగస్టు 20 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలం పారుపల్లి గ్రామంలో బీర్ల ఫౌండేషన్ సౌజన్యం తో వాటర్ క్యాన్లు పంపిణీ చేసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య ఈ సంధర్భంగా డప్పు సప్పుళ్ల తో,మహిళల కోలాటాలతో పారుపల్లి గ్రామస్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. గడప గడప తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సమావేశంలో గ్రామం నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు. ఆ తర్వాత వాటర్ క్యాన్లు పంపిణీ చేశారు. గ్రామంలో నూతనంగా నిర్మాణం చేస్తున్న అమ్మవారి ఆలయానికి విరాళం అందజేసారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రహదారి ఇలా వెళ్లేదేలా...

**– నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు. – పట్టించుకోని అధికారులు.**



**చింతపల్లి ఆగస్టు 20 (మనం న్యూస్):** సాగర్ హైదరాబాద్ ప్రధాన రహదారి నుంచి నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం గొడకొండ్ల గ్రామానికి వెళ్లే బిటి రహదారి ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిగా గుంతల మయంగా మారింది. రహదారి కుండా ప్రతినిత్యం వందలాదిగా వాహనాలు రాకపోకలు కొనసాగిస్తూ ఉంటారు. రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనదారులు రహదారి గుండా వెళ్తూ ప్రమాదాల బారిన పడుతున్నారు. సమంత శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయంపై మనం న్యూస్ కార్యదర్శి వివరణ కోరగా త్వరలోనే తాత్కాలిక మరమ్మతులు చేపడతానని తెలిపారు.

## శంకరశెట్టి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ సభకు భారీగా తరలిన శ్రేణులు



**కోదాడ,ఆగష్టు 20మనం న్యూస్:** సూర్యాపేట లో జరిగే సీఎం కేసీఆర్ ప్రగతి నివేధన సభకు కోదాడ ఎమ్మెల్యే బోల్లం మల్లయ్య యాదవ్ ఆదేశానుసారం కూచిపూడి ఎంపీటీసీ శంకరశెట్టి కోటేశ్వరరావు,గ్రామ శాఖ అధ్యక్షులు షేక్ అబ్దుల్ నబీ ఆధ్వర్యంలో కూచిపూడి గ్రామం నుండి సభకు బయలుదేరిన బస్సును జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ చాప నాగేశ్వరరావు,మాజీ సర్పంచ్ బాబూరావు,కాస్తాల శ్రీనివాసరావు,చిన్నపంగు సుదర్శన్ రావు,కస్తాల పుల్లయ్య,నన్నే సాహెబ్,రంగారావు ,ఏసు,లాజర్ ,కొండ,సిలార్,పుల్లయ్య,కాంతారావు,గ్రామ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు భారీగా తరలి వెళ్ళారు

## కాంగ్రెస్ పార్టీ తోనే ప్రగతి సాధ్యం: టిపిసిసి ప్రధాన కార్యదర్శి బాలు నాయక్



**చింతపల్లి ఆగస్టు 20 (మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీతోనే ప్రగతి సాధ్యమవుతుందని టిపిసిసి ప్రధాన కార్యదర్శి నేనావత్ బాలునాయక్ పేర్కొన్నారు. ఢిల్లీలోని ఏఐ సి సి అధ్యక్షులు మల్లికార్జున్ కర్గే ను ఆదివారం ఢిల్లీలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని ఎన్నికలలో భూస్థాపితం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరూ సిద్ధమవ్వాలన్నారు. దేవరకొండ ఖీల్లపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయుటకు అందరూ సహకరించాలన్నారు.

# ఆలేరులో ఎగిరేది కాంగ్రెస్ జెండానే..

**- ఆలేరు నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్.**

**- బొమ్మలరామారం మండలం రామలింగంపల్లి నుండి 300 మంది కాంగ్రెస్ పార్టీలోకి చేరిక..**





**యాదగిరిగుట్ట, ఆగస్టు 20 (మనం న్యూస్):** యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రామలింగంపల్లి గ్రామం నుండి సుమారు 300 మంది ఇతర పార్టీలకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలేరు నియోజకవర్గం లో చేసిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చలేదని అన్నారు. గంధం మల్ల నువ్వు రిజర్వాయర్ చేస్తానన్న హామీ ఎటు పోయిందని అన్నారు. ఎమ్మెల్యే ఆలేరు నియోజకవర్గంలో చేసింది ఏమీ లేదని అన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేకు అవకాశం ఇచ్చారని ప్రజలు ఇక ఆమెను తిరస్కరించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహిళలకు ఐదు రూపాయలకే గ్యాస్ సిలిండర్, మిత్తి లేని రుణాలు, ఐదు లక్షలతో గృహ లక్ష్మీ పథకం,రైతులకు రెండు లక్షల రుణమాఫీ, నాణ్యమైన ఎరువులు విత్తనాలు, యువకులు నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్, ఉద్యోగస్తులకు సకాలంలో జీతాలు, వృద్ధులు వికలాంగులు ఒంటరి మహిళలకు సకాలంలో పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కంచుకోటా అని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎంతోమంది కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సుమకతతో ఉన్నారని అన్నారు. చేరికలు నిరంతరం జరుగుతాయని అన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ వస్తేనే అభివృద్ధి జరుగుతుంద న్నారు. నియోజకవర్గంలో చేస్తున్న సేవా కార్యక్రమాలు చూసి వాటికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి చేరినట్లు వారు తెలిపారు. ఇటు తెలంగాణ రాష్ట్రంలో అటు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే గ్రామాలన్నీ అభివృద్ధి చెందుతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు కానుగు బాలరాజు గౌడ్, యాదగిరిగుట్ట ఉపసర్పంచ్ భరత్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# టియుడబ్ల్యూజె ఐజెయులో భారీ చేరికలు

ఖదీర్, సాగర్, కెవి. నాగేందర్ రెడ్డి,అంజయ్య సహా పలువురి చేరిక

జర్నలిస్టుల సంక్షేమం హక్కుల సాధనే లక్ష్యం : విరహత్ అలీ



**ఖమ్మం, ఆగష్టు 20(మనం న్యూస్) :** ఖమ్మం జిల్లాకు చెందిన టీజేఎఫ్, వివిధ సంఘాల నుంచి టీయూడబ్ల్యూజే(ఐజేయు) లో భారీగా చేరికలు జరిగాయి.. హైదరాబాద్ లోని టియూ డబ్ల్యూజె(ఐజెయు) యూనియన్ రాష్ట్ర కార్యాలయంలో ఖమ్మం నుంచి పెద్ద ఎత్తున జర్నలిస్టులు ఐజేయులో చేరగా వారందరిని యూనియన్ రాష్ట్ర కార్యదర్శి విరాహత్ అలీ, రాష్ట్ర నాయకులు సాదరంగా ఆహ్వానించారు. జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల సాధనే లక్ష్యంగా టియుడబ్ల్యూజె (ఐజేయు) పని చేస్తుందని రాష్ట్ర కార్యదర్శి కె. విరహత్ అలీ స్పష్టం చేశారు. ఆరు దశాబ్దాలు పైబడిన ఉద్యమ చరిత్ర కలిగిన ఐజేయు జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ వచ్చిందని ఏనాడు రాజీ ధోరణిని ప్రదర్శించ లేదని అన్నారు. ఆదివారం హైద్రాబాద్ లో జరిగిన కార్యక్రమ లో ఖమ్మం జిల్లాకు చెందిన వివిధ జర్నలిస్టు సంఘాల నుంచి పెద్ద సంఖ్యలో వివిధ మీడియా ప్రతినిధులు టియుడబ్ల్యూజె (ఐజేయు) లో చేరారు. విరహత్ అలీ, కె. సత్యనారాయణ, రాష్ట్రం ఉపాధ్యక్షులు కె. రాంనారాయణ సమక్షంలో వీరంతా యూనియన్ సభ్యత్వాన్ని స్వీకరించారు. సంఘంలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో విరాహత్ అలీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అతి పెద్ద సంఘంగా టియుడబ్ల్యూజె (ఐజేయు) తన ఖ్యాతిని నిలుపుకుంటుందన్నారు. మారిన పరిస్థితులలో జర్నలిస్టుల సమస్యల తీరు కూడా మారిందని నిరంతరం అధ్యయనం చేస్తూ సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధనకు ముందుకు సాగుతున్నామన్నారు. స్వ రాష్ట్రంలోనూ ఇండ్ల స్థలాల, హెల్త్ కార్డుల సమస్య పరిష్కారానికి నోచుకోలేదని ఆయన తెలిపారు. మండల స్థాయి నుంచి అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు నివాస స్థలం ఇవ్వాలని అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో చెల్లుబాటు అయ్యేవిధంగా క్యాష్ లెస్ పద్ధతిలో జర్నలిస్టులకు హెల్త్ కార్డులను అందించాలని ఐజెయు డిమాండ్ చేస్తుందన్నారు. ఇందుకు అనుగుణంగా సమస్య తీవ్రతను ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తూనే ఆందోళన కార్యాచరణ కూడా ప్రకటించడం జరిగిందని విరహత్ అలీ తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు రాం నారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఐజయు సంఘానికి ఖమ్మం జిల్లా వెన్నెముఖలా నిలిచిందన్నారు. అనేక ఇబ్బందులను ఎదుర్కొని బలియ శక్తిగా ఎదురులేని సంఘంగా నిలిచిందని ఈ నాడు చేరిన మిత్రులతో సంఘం మరింత బలోపేతమైందన్నారు. తమ పర అభిప్రాయానికి తావివ్వకుండా ఐక్యంగా ముందుకు సాగుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. టియుడబ్ల్యూజె (ఐజెయు) లో చేరిన వారిలో వి6 ప్రతినిధి ఎండి ఖదీర్, దిశ బ్యూరో చీఫ్ దువ్వా సాగర్, ఏపీ24 ప్రతినిధి నాగేందర్రెడ్డి, వి5 రీజినల్ కో ఆర్డినేటర్ కొమ్మెర వెంకటేశ్వర్లు, విజయం సంపాదకులు పెంద్ర అంజయ్య, జి–తెలుగు బ్యూరో కొత్త యాకేష్, భారత్ టుడే ప్రతినిధి సంతోష్, సీనియర్ రిపోర్టర్ రాంచంద్రమూర్తి, జర్నలిస్ట్ సంపత్ తదితరులు చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దొంతు రమేష్ వైట్ల, విష్ణు దాస్ శ్రీకాంత్, శంకర్ గౌడ్, రాజేష్, టియుడబ్ల్యూజె (ఐజేయు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, నేషనల్ కౌన్సిల్ సభ్యులు రవీంద్రశేషు, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావు, జిల్లా అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్, నాయకులు అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ..నాన్న ట్రస్ట్ వ్యక్తిత్వ నిర్మాణ కేంద్రం ..!

**- డీఏవో రాధ..!**

**మిర్యాలగూడ, ఆగష్టు 20 (మనం న్యూస్) :** సామాజిక సేవ లక్ష్యంగా





సాధినేని శ్రీనివాసరావు స్రవంతి ఏర్పాటు చేసిన అమ్మ నాన్న చారిటబుల్ ట్రస్ట్ వ్యక్తిత్వ నిర్మాణ కేంద్రంగా అడుగులు వేస్తోందని మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి రాధ అన్నారు. ఆదివారం అమ్మ నాన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కస్తూర్బా ట్యూషన్ పాయింట్ ను సందర్శించారు. ఈ ట్రస్ట్ ద్వారా విద్యార్థి దశ నుంచే సంగీతం, డాన్స్, స్పోర్ట్, స్పోకెన్ ఇంగ్లీష్ ను నేర్పిస్తున్న మూలంగా ఇంట్రెస్ట్ ఉన్న రంగాల్లో రాణించే అవకాశం ఉంటుందన్నారు. కల్చరల్ ఆక్టివిటీస్ ద్వారా వ్యక్తిత్వ వికాసం పెంపొందుతుందన్నారు. ప్రతిరోజు కొత్త అంశాన్ని నేర్చుకోవడం ద్వారా కాన్ఫిడెన్స్ పెరుగుతుందన్నారు. ఇందిరమ్మ కాలనీ వాసులకు ఈ ట్రస్ట్ ద్వారా పలు రకాల సేవలను అందించడం అభినందనీయమన్నారు. సామాజిక సేవకుల నుంచి స్ఫూర్తి పొందుతూ తాను సైతం ఉద్యోగ రీత్యా పేద వర్గాలకు అవసరమైన సేవలు అందిస్తున్నట్లు చెప్పారు.

# గోడకొండ్ల(వి. టి. నగర్)ను మండల కేంద్రంగా ప్రకటించాలి: కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు లక్ష్మణ్.



**చింతపల్లి ఆగస్టు 20 (మనం న్యూస్):** గోడకొండ్ల (వి. టీ. నగర్)ను మండల కేంద్రంగా ప్రకటించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఊరే లక్ష్మణ్ డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామపంచాయతీ లోని వెంకటేశ్వరనగర్(మాల్) లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండు జిల్లాల కూడలి ప్రముఖ వ్యాపార విద్యా కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న గోడకొండ్ల(వి.టి.నగర్) మండల కేంద్రం ప్రకటించడం వల్ల ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలు పరిష్కారం అవుతాయ న్నారు. ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లడానికి కృషి చేయాలన్నారు.